# అగ్రహారంలో కన్నుల పండుగగా దుర్గమాత విగ్రహ ప్రతిష్ట

**: ప్రత్యేక పూజలు చేసిన పలు రాజకీయ పార్టీల నాయకులు**



**గోనెగండ్ల మార్చి 6 ప్రభాతవార్త**
మండల పరిధిలోని బి.అగ్రహారం గ్రామంలో దుర్గమాత నూతన దేవాలయలను నిర్మించి అమ్మవారి విగ్రహ ప్రతిష్టకార్యక్రమం భక్తులు భక్తి శ్రద్దలతో చేపట్టారు. బుధవారం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది.వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అగ్రహారం గ్రామస్థులే కాక కర్నూలు, బళ్లారి, మహబుబ్‌నగర్, ఆదోని ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హజరయ్యారు.టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి,ఎమ్మిగనూరు టీడీపీ నాయకులు మాచాని సోమనాథ్,మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ ఏడాది వర్షాలు సకాలంలో కురిసి ప్రజలు సుఖంగా ఉండాలని కోరారు.అలాగే వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ ఎంపీ బుట్టా రేణుక కూడా ప్రత్యేక పూజలు చేశారు.పలు రాజకీయ పార్టీల నాయకులు హజరై పూజలు చేశారు.



**గొంతేండిన అగ్రహారం :**
గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రమైంది. గ్రామానికి తాగునీరు అందించే బోర్లకు నీరు అందక పోవడంతో గ్రామానికి నీటి సరఫరా సక్రమంగా జరగలేదు.గ్రామంలో 5000 మంది జనాభా ఉన్నారు.దీనికి తోడు గ్రామానికి వచ్చిన భక్తులు,బందువులు నీటి సమస్యతో ఇబ్బందులు పడ్డారు.దీంతో పలు రాజకీయ పార్టీల నాయకులు ట్యాంకర్లతో నీటిని అందించిన నీటి సమస్య తీరలేదని గ్రామస్థులు తెలిపారు.


# కర్నూలు | నంద్యాల వార్త

7 మార్చి , 2024 గురువారం పేజీలు 4


## ఎమ్మెల్యేగా.. ఒక అవకాశం ఇవ్వండి

**– టీజీ భరత్**



**కర్నూలు న్యూసిటి, మార్చి 6, ప్రభాతవార్త:**
రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని కర్నూలు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి టీజీ భరత్ ప్రజలను కోరారు. నగరంలోని 3వ వార్డు బండిమెట్టలో ఆయన టీజీ భరత్ భరోసా యాత్ర కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిశారు. చంద్రబాబు ముందుచూపుతో రాష్ట్ర ప్రజల భవిష్యతు మార్చే పథకాలు రూపొందించారన్నారు. తాను ఐదేళ్ల చేసే అభివృద్ధి 20 సంవత్సరాలు ప్రజలకు మంచిజీవితం ఇస్తుందన్నారు. కర్నూలు ప్రజల సమస్యలు తెసుకొని 6 గ్యారెంటీలు తాను సిద్దం చేశానని తెలిపారు. ప్రజలు తనకు ఓటువేసి గెలిపిస్తే నిజమైన పాలకుడిగా సేవలు అందిస్తా నని హామి ఇచ్చారు. మహిళలకు స్వయం ఉపాధి కలిపించేందుకు ప్రత్యేక కార్యాచరణ తయారుచేశానన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు చంద్రబాబుతో మాట్లాడి పరిశ్రమలు తీసుకోస్తామన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నేతలు నాగ వీరాంజనేయులు, ఉమా మహేశ్వరీ, నరేష్, కిరణ్, శ్రీనివాసులు, గౌస్, రమేష్, జీకే రమేష్, మోహన్, అక్బర్, హరి, విజయ్, మధు, నాగ

# నల్లమలల్లో... పెద్దపులికి ఏమైంది...!?

- గడిచిన ఐదేళ్ళలో పదుల సంఖ్యలో పెద్దపులుల మృతి
- ఎన్‌టిసిఎ బృందంతో పెద్దపులుల సంరక్షణ
- ఎన్ఎస్‌టిఆర్ పరిధిలో వేటగాళ్ల ఉచ్చులో బలవుతన్న పులులు
- వివిధ ప్రమాదాలలో మృతి చెందిన చిరుతలు, పెద్దపులులు
- అటవీశాఖ ఆధ్వర్యంలో వేటగాళ్లపై ప్రత్యేక నిఘా..! ఎఫ్‌డిపిటి డైరెక్టర్ బిఎన్ మూర్తి
- తప్పుదారి పట్టిస్తున్న అటవీశాఖ అధికారులు..?



**నల్లమల అటవీ ప్రాంతంలో వన్యప్రానులకు ఆవాసంగా ఉంటూ దేశంలోనే పెద్దపులుల సంరక్షణలో నల్లమల అటవీ ప్రాంతం మొదటి స్థానంలో నిలచిందని చెప్పవచ్చు. గడిచిన ఐదు సంవత్సరాలలో పదుల సంఖ్యలో ప్రతి సంవత్సరం పెద్దపులులు ఏదో ఒక రూపంలో మృత్యుఘోష పడుతునే ఉన్నాయి. ఒకవైపు రోడ్డు ప్రమాదాలు మరో వైపు వేటగాళ్ల ఉచ్చులో బలవుతున్నాయి. నల్లమలలో పెద్దపులికి ఏమైంది...? వన్యప్రానులపై వేటగాళ్లు వేసే ఉచ్చులో పెద్దపులి ఎందుకు పడుతుంది వీటి వెనుక రహస్యం ఏమిటి గడిచిన మూడు సంవత్సరాలలో ఎప్పుడు జరగని విదంగా పులులు ఎందుకు వరుసగా మృతి చెందుతునే ఉన్నాయి. సంరక్షణ చేయాల్సిన అటవీశాఖ అధికారులు, నిర్లక్ష్యమా లేక వన్యప్రానుల ప్రాణాలతో చలగాటం ఆడుతున్న అధికారుల తీరుపై ,, ప్రత్యేక కథనం..**

**ఆత్మకూరు మార్చి6,ప్రభాతవార్త:**
గత రెండు రోజుల క్రితం ఎన్ఎస్‌టిఆర్ పెద్దపులుల అభయారణ్యం పరిదిలోని ఆత్మకూరు వన్యప్రాని విబాగం ఆత్మకూరు రేంజ్ పరిధిలో ఓ పులి ప్రాణాలతో కొట్టుమిటాడుతూ ఉచ్చులో పడిన పులిని సంరక్షణ చేసేందుకు గత పది రోజుల నుంచి రిస్క్యూ ఆపరేషన్‌ను అధికారులు ప్రారంభించారు. అయితే ఆ పులికి నడుముకు బలమైన గాయం కావడంతో కొలుకోలేని పరిస్థితిలో ఉన్నట్లు సమాచారం. గడిచిన ఐదు సంవత్సరాలలో నల్లమల అటవీ ప్రాంత పరిధిలోని నాగార్జున సాగర్, శ్రీశైలం, గుండ్లబ్రహ్మేశ్వర స్వామి అభయారణ్యంలో వివిద ప్రమాదాలలో మృతి చెందిన పెద్దపులుల వివరాలు 2018 మార్చి 28వతది శ్రీశైలం రేంజ్‌లోని నర్రమామిడి చెరువు వద్ద రెండు పెద్ద పులులు భీకారంగా ఒకదానిపై ఒకటి దాడి చేసుకోడంతో ఒక పులి మరణించింది. అదే సంవత్సరంలో సెప్టెంబర్ 5వతేదిన మార్కాపురం అటవీ డివిజన్ పరిధిలో ఎర్రచెరువు వద్ద పెద్దపులి మరణించిన్నట్లు అటవీశాఖ అధికారులు గుర్తించారు. 2018 నవంబర్ 18వతేదిన గిద్దలూరు డివిజన్ రాచర్ల సమీపంలో పెద్దపులి కూన ఒకటి మరణించిన్నట్లు అటవీశాఖ అధికారుల గణంకాలు తెలుపుతున్నాయి. 2019 ఏప్రిల్ 17వతేదిన నంద్యాల డివిజన్...

• వివరాలు 2లో

## ఇంటర్ పరీక్షల్లో 2,667 విద్యార్థులు గైర్హాజరు



**నంద్యాల విద్య, మార్చి 6, ప్రభాతవార్త:**
ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాల్లో ఇంటర్ పరీక్షలు బుధవారం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాతంగా జరిగినట్లు కర్నూలు ఆర్ఐఓ ఎస్ఎస్వీ గురువయ్యశెట్టి నంద్యాల డివిఈఓ సునీతలు తెలిపారు. పరీక్షలు మ్యాథ్స్, బాటనీ, సివిక్స్ పరీక్షలు నిర్వహించారు. నంద్యాల జిల్లాలో రెగ్యులర్ ఒకేషనల్ విద్యార్థులు పరీక్షకు 15,802 మంది విద్యార్థులు ధరఖాస్తుచేసుకోగా 14,945 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. 857 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. కర్నూలు జిల్లాలో 25,530 విద్యార్థులు పరీక్షకు ధరఖాస్తు చేసుకోగా 24,567 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవ్వగా 963 విద్యార్థులు గైర్హాజరయ్యారు. జిల్లాలో ఎక్కడా మాల్‌ప్రాక్టిస్ కేసులు నమోదు కాలేదు. సిటింగ్‌స్క్వాడ్, ఫ్లయింగ్‌స్క్వాడ్ అధికారులు అకస్మిక తనిఖీలు చేపట్టారు.

## పట్టువస్త్రాలు సమర్పించిన కాణిపాక వరసిద్ధి వినాయకుడు

**మహానంది, మార్చి 6, ప్రభాతవార్త:**
ప్రముఖ శైవక్షేత్రమైన మహానంది క్షేత్రంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా కాణిపాక వరసిద్ది వినాయకుడు దేవస్థానం నుంచి స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు తీసుకువచ్చారు. సాంప్రదాయబద్దంగా ప్రతియేటా మహానంది క్షేత్రంలో జరిగే బ్రహ్మోత్సవాలకు అనవాయితీ ప్రకారం పట్టువస్త్రాలు సమర్పించడం జరుగుతుందని ఆలయ వేదపండితులు రవిశంకర్ అవధాని తెలిపారు. ఆలయ వేదపండితులు రవిశంకర్ అవధాని, ఆలయ సిబ్బంది, కాణిపాకం దేవస్థానం సిబ్బంది ప్రత్యేక పూజల అనంతరం స్వామి అమ్మవార్లకు భక్తితో సమర్పించారు.



# నల్లగట్ల వద్ద.. ఘోర రోడ్డు ప్రమాదం..!

- ఆగి వున్న లారీని వెనుకగుద్దిన కారు
- కారు నుజ్జు నుజ్జు ఐదుగురు అక్కడికక్కడే మృతి



**ఆళ్లగడ్డ, మార్చి 6, ప్రభాతవార్త:**
దైవదర్శనానికి వెళ్లి తిరిగి వెళ్తుండగా నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల వద్ద బుధవారం తెల్లవారుజామున ఆగివున్న లారీని కారు వెనుకగుద్దడంతో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కారు నుజ్జు నుజ్జు అయింది. కారులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు అక్కడికక్కడే మృతిచెందారు. మృతుల్లో ఇద్దరు నవదంపతులున్నారు. సికింద్రాబాద్, ఎస్ వెంకటాపురంలోని



ఒకే కుటుంబానికి చెందిన ఉదయ్‌కిరణ్, కావ్య, లక్ష్మీ, సాయి కిరణణ, శ్రీనివాసులు సిఫ్ట్‌కారులో దైవదర్శనానికి తిరుమల తిరుపతి దేవస్థానం దైవదర్శనానికి వెళ్లారు. దర్శనం ముగించుకొని తిరుగు ప్రయాణంలో ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల వద్ద లారీని ఆపి డ్రైవర్ బహిర్భూమికి వెళ్లగా, ఆగివున్న లారీని అతివేగంతో కారు వెనుకగుద్దంతో ఘోర రోడ్డు ప్రమాదానికి గురై మృత్యువాత పడ్డారు. మృతుల్లో కావ్య, ఉదయ్ కిరణ్‌లకు గత నెల ఫిబ్రవరి 29న వివాహం జరిగినట్లు సమాచారం. నవ వధువులు మృతిచెందడంతో అందరి హృదయాలను కలిచివేసింది. ఆళ్లగడ్డ రూరల్ సిఐ హనుమంతు నాయక్, సిబ్బందితో హుటాహుటిన ఘటనస్థలానికి చేరుకొని విచారణ చేపట్టామని వివరాలు వెల్లడించారు. మృతులను పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## సంగమేశ్వరుని దర్శనం.. సకల పాపహరణం..!



**కొత్తపల్లి,మార్చి6,ప్రభాతవార్త :**
మహాశివరాత్రి నాడు సప్తనదుల్లో స్నానం ఆచరించి సంగమేశ్వరుడిని దర్శనం చేసుకుంటే పాపల నుంచి విముక్తి,మోక్షం లభించి నరకలోక ప్రవేశం తప్పుతుందని భక్తుల నమ్మకం మహశివరాత్రికి సంగమేశ్వరానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు.గర్భాలయం ఏడాదిలో కొన్ని నెలలు మాత్రమే దర్శన భాగ్యం ఉండటంలో దర్శనం కోసం భక్తులు తరలివస్తారు.ప్రతి సంవత్సరం ఎనిమిది నెలలు నీటిలో ఉండి పిబ్రవరి మాసం చివరి వారంలో దర్శనమిచ్చేది.ఈ ఏడాది పకృతి వైపరిత్యం వలన నవంబర్ మాసంలోనే సంగమేశ్వరుని ధర్శన భాగ్యం లభించింది.వేల సంవత్సరాల చరిత్ర కలిగి ఉన్న ఆధ్యాత్మిక ప్రాతం ఎందరో మునుల తపస్సుకు ఆశ్రయించిన స్థలం సప్తనదుల సంగమేశ్వరం.

**ప్రపంచంలోనే ఏడు నదులు కలిసే ఏకైక ప్రదేశం :**
నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలంలోని సప్తనదుల సంగమేశ్వరంలో తుంగ,భద్ర,క్రిష్ణ,వేణి,హీమ,మలాపహరిణి,భవనాసి అనే ఏడు నదులు కలిసే అద్భుతమైన ప్రదేశం పురాణాల ప్రకారం ప్రజల పాప ప్రక్షాళన చేస్తూ పాపులను పునీతులుగా మారుస్తున్న గంగానదికి కాకి రూపం వచ్చిందని ఆ రూపం పోగోట్టుకోవాటానికి సయస్త తీర్థాలతో జలకమాడుతూ తిరుగుతూ సంగమంలో స్నానం చేసి హంస రూపం పోందిందని కథనం పాపం నివృతం అయినందుకుఈ ప్రదేశానికి నివృతి సంగమేశ్వరం అని పేరు.

**కొన్ని నేలలు మాత్రమే పూజలు :**
ఆలయ సముదాయము ఒకప్పుడు ఒక వేలుగు వెలిగిన ఆలయం క్రమంగా శిథిలమైపోయింది. ప్రస్తుతం కనిపిస్తున్న ఆలయం సుమారు 200 సంవత్సరాల క్రితం స్థానిక ప్రజలు నిర్మించారు. సుమారు ఇరవై వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆలయంతో పాటు,చుట్టూ ప్రకారం నిర్మించినట్లు శిథిలాలను చూస్తుంటే అర్థమవుతుంది. ప్రస్తుతం కనిపించే ప్రాధాన ఆలయం అత్యంత సాదసీదాగా ఉంటుంది.ముఖమండపం పూర్తిగా శిథిలమైపోగా అంతరాలయం, గర్భాలయాలు మాత్రమే దర్శనమిస్తున్నాయి.గర్భాలయంలో సంగమేశ్వరుడు పూజలందుకున్నారు. శివుడు వెనక వైపున ఎడమ భాగంలో శ్రీలలితాదేవి, కుడివైపున వినాయకుడు దర్శనమిస్తారు.శ్రీశైలం ప్రాజెక్ట్ నీటిలో ఈ ఆలయం పూర్తిగా మునిగి పొవడం వలన నిత్యం పూజలు జరగవు.ఏడాదిలో నాలుగు నెలలు మాత్రమే పూజలు జరిగేవి.ఈ ఏడాది త్వరగా శ్రీశైల జలాశయ నీటిమట్టం తగ్గడంతో సంగమేశ్వరుడు జలాధివాసం నుంచి త్వరగా బయటపడటంతో దర్శనభాగ్యం త్వరగా లభించింది. ఈ ఏడాది 8 నేలల పాటు సంగమేశ్వరుడిని దర్శనభాగ్యం లభించే అవకాశము ఉంది.

**మహాశివరాత్రికి ఏర్పాట్లు :**
మహాశివరాత్రికి సంగమేశ్వరానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండ ఏర్పాట్లు చేస్తున్నట్లు సంగమేశ్వర ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ తెలిపారు.ఇప్పటికే ఆలయంలో చలువ పందిళ్లు,ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు.ఆలయ ప్రాంగణంలో జాగారణ రోజున ప్రత్యేక నాటక ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు.

# జగన్‌రెడ్డి నిన్ను గద్దె దించడానికి ప్రజలు సంసిద్ధం : బిసి

**: గుక్కెడు నీటి కోసం దిక్కులు చూస్తున్నజనం**
**: ఒక్క చాన్సుఅని నమ్మి అదికారం ఇక చాలు**
**: నవరత్నాలు నవ మోసాలే..!**



**కోవెలకుంట్ల,మార్చి 6,ప్రభాతవార్త**
ప్రాణాదారమైన త్రాగు నీరు అందించడము స్థానిక శాసనసభ్యులు కాటసానిరామిరెడ్డి ఘోరంగా విఫలం అయ్యాడని ఒక్క చాన్సు అంటు అదికారము చేపట్టి నవరత్నాల పేరుతో జగన్ నవ మోసాలు చేస్తున్న జగన్‌రెడ్డిని గద్దె దించడానికి జనం సంసిద్దంగా ఉన్నారని మాజీ శాసన సభ్యులు బిసి జనార్దనరెడ్డి కాటసాఈని, ముఖ్య మంత్రిపై నిప్పులు చేలరేగాడుబాబు ష్యూర్టి భవిసత్తు గ్యారెంటీ లో బాగంగా కోవెలకుంట్ల పట్టణంలో మూడవ రోజును స్థానిక యల్ యం కాంపౌండునందు అయన కార్యక్రమము నిర్వహించారు. ఈసందర్భముగా అయన మహిలులు నీరాజనము పలికారు.అదికార వైసిపి ఏదైతే యల్‌యం కాంపౌండు అంటున్నారో అదే కాంపౌండులో బిసికి మహిళలు నీరాజనము పలికారు. బారీ గజమాలతో స్వాగతము పలికారు. అనంతరము అయన కాలనీలో ఇంటింటి తిరుగుతూ జగన్ చేస్తున్న మోసాలను వివరిస్తున్న బాబును అదిరిస్తే మీరు మీపిల్లలకు జరుగు మేలును వివరిస్తు ముందుకు సాగారు ఇంటింటా కార్యక్రములో యువనాయకుడు పేరా శ్రీదరరెడ్డి, బిజినవేములు వుశేనయ్య, బండ్ల దస్తగిరి గడ్డం నాగేశ్వరరెడ్డి, గడ్డం అమరనాదరెడ్డి లాయరు శ్రీకాంత్,పెనుగొండ. రాజశేఖరు. మురళీ,బివిప్రసాదరెడ్డి తదిరులు వెంట ఉన్నారు. ఈసందరభ్రముగా అయన మాట్లాడుతూ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కోవెలకుంట్ల పట్టనరంలో ఇందిరమ్మకాలనీ,స్వామినగరు మరియు పలు కాలనీలో తాగు నీటి కొరకు ప్రజలు ఇబ్బందులు పడుతు న్నా స్థానిక ఎంయల్ఎ కాటసాని పట్టించుకోవడము లేదన్నారు. కేవలము సొంత స్వార్థరాజకీయాల కోసం పరితపిస్తు ప్రజలను బలి పశువులను చేస్తున్నాడని మండి పడ్డారు. ఎన్నికల సమయంలో జగన్‌రెడ్డి నవరత్నాలు అంటు డప్పుకోట్టాడు, ఎన్నికలు అయ్యక నవరత్నాలు కాస్తా నవమోసాలు అయ్యాయని అరోపించారు. అమ్మవడి పథకము కింద రూ 15000ఇస్తానిచెప్పి కేవలమురూ 13000లకు కుదించి ప్రజలను మోసము చేశాడన్నారు ఇంకా ఏదోక సాకులు నిబందనలతో ప్రజలను నయవంచన చేస్తున్న అసమర్థ ముఖ్యమంత్రి జగన్ అంటు తీవ్ర విమర్శలు చేశాడు, మరోవైపు అప్పకే దాదాపు రూ 11లక్షలు కోట్లకు పైగా అప్పులు ఈ రోజుకి అప్ప పుట్టకుంటే జీతాలిచ్చే పరిస్థితి కూడా లేని స్థితికి రాష్ట్రాన్ని దిగజార్చాడని అరోపించారు. అదికారములోకి వచ్చినప్పటి నుండి పెట్టుబడుల్ని రాష్ట్రం నుండి తరిమి వేసి పెట్టుబడి పెట్టేందుకు వచ్చిన వారిపై బెదిరింపులకు దిగుతున్నారని అరోపించారు. ఇప్పటి వరకు అనుసరించిన విదానాలతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎవరూ అన్నారు. ఈ స్థితిలో రాష్ట్రాన్ని నడుపడము ఎలాగు చేతకాదు ఈఅసమర్థ ముఖ్యమంత్రిని ఎప్పుడు గద్దెదించి ఈరాష్ట్రాన్ని బాగు చేసుకుందామా అని ప్రజలు ఎదరుచూస్తున్నారు ఒక్క చాన్సుఅంటు నిమ్మంచి అదికారము ఇచ్చినందుకు నష్టపోయింది చాలు అంటు ప్రజలు గద్దిస్తున్నారని బిసి తీవ్రంగా విమర్శించారు

## కౌన్సిల్‌లో.. మాటల యుద్ధం..!

- మునిసిపల్ నిధులు ఏమైనట్లు.. టిడిపి కౌన్సిలర్ దయాసాగర్
- సమస్యలపై ప్రశ్నిస్తే వైస్ ఛైర్మన్ జోక్యం చేసుకుంటాడు..
- మధ్యలో బెల్ కొట్టి సమావేశం ముగించి వెళ్ళుతున్న ఛైర్మన్
- అధికారులపై, వైసిపి నాయకులపై ఆవేదన వ్యక్తం



**ఎమ్మిగనూరు , మార్చి 06 ప్రభాతవార్త:**
ఎమ్మిగనూరు పట్టణంలో మునిసిపాలిటీ జనరల్ ఫండ్ నిధులు ఏమైనట్లు అనే అంశంపై బుధవారం మునిసిపల్ ఛైర్మన్ అధ్వర్యంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో అధికార, ప్రతి పక్ష నాయకుల మధ్య మాటల యుద్ధం నెలకొంది. ఎమ్మిగనూరులో వివిధ కాలనీలో బోర్లు పాడైపోవడం జరిగింది. వెంటనే వాటిని మరమ్మత్తులు చేసి పట్టణ ప్రజలకు నీటి సమస్య తీర్చాలన్నారు. 15ఫైనాన్స్ కింద అభివృద్ధి చేసి పెండింగ్ నిధులు రూ.2కోట్లు బిల్లులు మంజూరు కాలేదన్నారు. జనరల్ ఫండ్‌లో రూ.4కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. అయితే జనరల్ ఫండ్ నిధులన్ని 15ఫైనాన్స్ నిధులతోనే వాడుకోవాలని ఈమధ్య కాలంలో మునిసిపాలిటీకి ఒక ఆర్డర్ రావడం జరిగిందన్నారు. 15ఫైనాన్స్ నిధులు రూ.14కోట్లు ఉంది, అందులో రూ.3కోట్లు అభివృద్ధి పనులకు గాను వినియోగించడం జరిగింది. అయితే ఇప్పటి వరకు కాంట్రాక్టర్లుకు రూ.3కోట్లు బిల్లులు మంజూరు కాలేదు, 15ఫైనాన్స్ నిధులను జనరల్ ఫండ్ కింద వాడుకోవలని ఆర్డర్ రావడం భాదకరమన్నారు. 15ఫైనాన్స్ కింద రూ.10కోట్లు నిధులకు సంబంధించి నాలుగు సార్లు టెండర్లు వేసినప్పటికి ఏ కాంట్రాక్టరు ముందుకు రావడం లేదన్నారు. ఎందుకంటే పెండింగ్ బిల్లులే మంజూరు కావడం లేదు కాబట్టి అని ఆరోపించారు. ఈరోజు మునిసిపాలిటీ పరిస్థితి ఎలా ఉందంటే మినరల్ వాటర్, పేపర్ కొనే పరిస్థితి లేదన్నారు. అంత డబ్బు ఉంది..ఇంత డబ్బు ఉందని బడ్జెట్ సమావేశాలు పెట్టుకుంటున్నామే తప్ప జనరల్ ఫండ్ డబ్బులు ఎవరు స్వాహ చేస్తున్నారని ప్రశ్నించారు. టిడిపి కౌన్సిలర్ దయాసాగర్ అధికారులను, ఛైర్మన్ ప్రశ్నిస్తుంటే వైస్ ఛైర్మన్ మధ్యలో జోక్యం చేసుకొని మాటల యుద్ధాన్ని ప్రకటించారు. జకాతి పరిపాలన మొత్తం వైస్ ఛైర్మన్ అనుచరులతోనే కొనసాగిస్తూ జకాతి సోమ్ము మునిసిపాలిటీకి చెల్లించకుండా స్వాహ చేస్తూ అవినీతికి పాల్పడుతూ మునిసిపాలిటీని ముంచుతున్నా ఎవరు పట్టించుకోవడం లేదని దయాసాగర్ ఆవేదన వ్యక్తం చేశారు. డిపాజిట్ లేకుండా వేలం పాటలు నిర్వహించలేదా..? జీప్లస్ త్రీ ఇళ్ల నిర్మించి పేదలకు ఇంత వరకు ఎందుకు ఇవ్వలేదు అని ప్రశ్నించారు.? సమస్యలపై అధికారులను ప్రశ్నిస్తే వైస్ ఛైర్మన్ మధ్యలో కలగచేసుకొని కౌన్సిల్ సమావేశం మధ్యలో వెళ్లిపోయేలా చేస్తున్నాడని తెలిపారు. ఎందుకంటే అవినీతి బాగోతం ఎక్కడ బయటపెడుతామోనని ముందస్తుగా నిధులపై ప్రశ్నిస్తే చాలు ప్రతి కౌన్సిల్‌లో మధ్యలో తలదూర్చి సమావేశాన్ని ముగించి వెళ్లిపోతున్నారు. ఈసారి కూడ అదే పరిస్థితి నెలకొంది. కాంట్రాక్టర్ల బిల్లులపై, అభివృద్ధి నిధుల గురించి, పట్టణ సమస్యలపై ప్రశ్నిస్తే కౌన్సిల్ సమావేశాన్ని బెల్ కొట్టి ముగిస్తున్నారని ఆరోపించారు. దీంతో టిడిపి కౌన్సిలర్లు దయాసాగర్, రాందాస్ గౌడ్‌లు కౌన్సిల్ హాల్‌లో బైఠాయించి సమస్యలను విన్నవించారు.

## కార్యకర్తల జోలికొస్తే.. సహించేది లేదు..!

- కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటా..
- ముఖ్యమంత్రి జగన్‌ను విమర్శించే స్థాయి గుమ్మనూరు జయరాంకు లేదు..
- ఆలూరు వైకాపా ఇంచార్జ్ విరుపాక్షి



**ఆలూరు,మార్చి 6,ప్రభాతవార్త**
ఆలూరు నియోజకవర్గంలో వైసిపి కార్యకర్తల జోలికొస్తే..సహించేది లేదని..కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని..ఆలూరు వైకాపా ఇంచార్జ్ విరుపాక్షి హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ నందు ఆలూరు నియోజకవర్గంలోని 6మండలాల వైకాపా సీనియర్ నాయకులు,కార్యకర్తలతో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో విరుపాక్షి మాట్లాడుతూ గుమ్మనూరు జయరాంకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌ను విమర్శించే స్థాయి లేదన్నారు. తెలుగుదేశం పార్టీలోకి వెళ్లి పెద్ద తప్పు చేశారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదరించి ఐదేళ్ల పాటు...

2లో

# నల్లమలల్లో... పెద్దపులికి ఏమైంది...!?

**(మొదటి పేజీ తరువాయి ) :** పరిధిలోని చెలిమరేంజ్‌లో రైల్వేట్రాక్‌పై పెద్దపులి రైలు డికొట్టి మరణించిన విషయం అందరికి తెలసిందే. 2021 నవంబర్ 12వతేదిన ఒక ఆడపులి అదే రైల్వే ట్రాక్‌పై పెద్దపులి మరణించిన్నట్లు అటవీశాఖ అధికారులు గుర్తించారు. 2021 మే 11న ఆత్మకూరు అటవీ డివిజన్ పరిధిలోని బైర్లూటి రేంజ్‌లో పెద్దఅనంతాపురం సెక్షన్‌లో పెద్దపులి మృతి చెందిన్నట్లు అధికారులు గుర్తించారు. 2022 ఆగష్టు 9వతేదిన ఆత్మకూరు అటవీ డివిజన్ పరిధిలో వెలుగోడు రేంజ్‌లో మెడకు ఉచ్చుతో పెద్దపులి మరణించిన్నట్లు అటవీశాఖ అధికారులు గుర్తించారు. 2023 ఏప్రిల్ 12వతేదిన ఆత్మకూరు అటవీ డివిజన్ పెచ్చెర్వు సెక్షన్ పరిధిలో అనుమాన స్పదంగా ఓ చిరుత పులి మృతి చెందిన్నట్లు అధికారుల గణంకాలు తెలుపుతున్నాయి. బైర్లూటి, నాగులూటి, శ్రీశైలం, ఆత్మకూరు, వెలుగోడు రేంజ్‌లలో ఏదో ఒక చోట పెద్దపులి మృత్యువాత పడుతునే ఉంది. శ్రీశైలం శిఖరం, హటకేశ్వరం సమీపంలో రెండు సార్లు రోడ్డు ప్రమాదంలో చిరుత పులి, పులి పిల్ల రోడ్డు ప్రమాదంలో చనిపోయిన్నట్లు అటవీశాఖ అధికారులు గుర్తించారు. గత నెలలో బైర్లూటి సమీపంలో కర్నూలు - గుంటూరు జాతీయ రహదారిపై ఓ చిరుత పులి రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. వరుసగా పెద్దపులులు, చిరుత పులులు మృతి చెందడంపై అటవీశాఖ అధికారుల పనితీరుపై వన్యప్రాణుల ప్రేమికులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో అటవీకి సమీపంలో ఉన్న గ్రామాలలో వన్యప్రానులు జన సంచారంలోకి రావడంతో ప్రమాదం పోంచు ఉన్నప్పటికి అటవీశాఖ అధికారులు, అవగాహన కలి ్పంచాల్సిన అవసరం ఎంతైన ఉంది. పెద్దగుమ్మడాపురంలో టి29 పెద్దపులి ఆచూకి ఇంత వరకు తెలియలేదు. 4 పులి కూనలను నాలుగు రోజుల పాటు సంరక్షణ చేసి తిరుపతిలోకి వెంకటేశ్వర జూకు తరలించారు. అందులో ఒక పులి కూన మృతిచెందిన విషయం అందరికి తెలసిందే. పులులు ఎందుకు మాయం మవుతున్నాయి. నల్లమల అటవీలో అసలు ఏమి జరుగుతుంది అనే విషయాలను నేషనల్ వైల్డ్ లైఫ్ టైగర్ ఆథారిటి అధికారుల బృందం పర్యవేక్షణ చేసి నిజాలను వెలికి తీయాలని పలువురు వన్యప్రాని ప్రేమికులు అటవీశాఖ అధికారులను కోరుతున్నారు.

**ప్రభాతవార్తతో మాట్లాడుతున్న ఎన్ఎస్‌టిఆర్ ఎఫ్‌డిపిటి బిఎన్.మూర్తి...** పెద్దపులుల అభయాణ్యంలో వన్యప్రానుల సంరక్షణపై అటవీశాఖ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసే విదంగా చొరవ తీసుకుంటున్నామని వెల్లడించారు. గత మూడు రోజుల క్రితం ఆత్మకూరు అటవీ డివిజన్ పరిధిలో 3 సంవత్సరాల వయస్సు ఉన్న ఆడపులి ఉచ్చులో పడి తిరుగుతున్న విషయాని మా సిబ్బంది గమనించడంతో పది రోజుల నుంచి రిస్క్యూ ఆపరేషన్ ద్వారా పులిని సంరక్షణ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం నల్లమల అటవీ ప్రాంతంలోని పెద్దపులు అభయారణ్యంలో వేటగాళ్ల ఉచ్చులో బలై పోతున్న వన్యప్రానులను కాపాడుకునేందుకు వేటగాళ్లపై అటవీశాఖ అధికారులు ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందని అన్నారు. రిస్క్యూ అయిన పెద్దపులుల సంరక్షణ చేయడంలో అటవీశాఖ అధికారులు ముందుంటారని వివ



రించారు. గ్రామీణ ప్రాంతాలలో వన్య ప్రానులు జనసం చారం లోకి వస్తే వెంటనే అటవీశాఖ అధి కారులకు తెలియజేసే విదంగా ప్రజలు ముందుకు రావాలని వివరించారు.

# కార్యకర్తల జోలికొస్తే.. సహించేది లేదు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** మంత్రిగా కొనసాగిస్తే ముఖ్యమంత్రి జగన్‌నే విమర్శిస్తావా..అంటూ మండిపడ్డారు. రాష్ట్రంలోని బిసిలకు సముచిత స్థానం కల్పించిన పార్టీ వైకాపా పార్టీ అన్నారు. కార్మిక శాఖ మంత్రిగా ఐదేళ్ల పాటు ఏకధాటిగా మంత్రిగా కొనసాగించిన సిఎం జగన్‌పైనే గుమ్మనూరు జయరాం ఎవరో చెప్పిన మాటలు విని తెదేపా పార్టీలో చేరడం కోసం తన స్థాయిని సైతం మరచి ముఖ్యమంత్రిని విమర్శించడం ఏమిటని ఘాటుగా ప్రశ్నించారు. గుమ్మనూరు జయరాం బిసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా ఉండడం వల్లే ఆయనకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందలం ఎక్కించారని అలాంటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఫోటోను పెట్టుకుని జయరాం పూజలు చేయాలని ఆయన అన్నారు. గుమ్మనూరు జయరాం ఐదేళ్ల కాలం పాటు ఏకధాటిగా కార్మిక శాఖ మంత్రిగా ఉండి కూడా నియోజకవర్గ అభివృద్ధిని మరచి కేవలం తన సోదరుల ప్రోద్బలంతో ప్రతి పనికి ఓ రేటును నిర్ణయించి ధనార్జనే ధ్యేయంగా పనిచేశారన్నారు. నియోజకవర్గ అభివృద్ధిని మరిచి తన స్వలాభం చూసుకున్నాడన్నారు. అంతేకాకుండ తనతో పాటు డోన్‌కు మంత్రిగా కొనసాగుతున్న బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి నియోజకవర్గాన్ని అన్నిరకాలుగా అభివృద్ధి పరచారని అయితే గుమ్మనూరు మాత్రం ఆలూరును అభివృద్ధి పరచడంలో ఎందుకు వెనుకబడ్డారని ప్రశ్నించారు. ప్రస్తుతం తాను నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో గడప గడపకు వెళుతుంటే ప్రతి చోట గుమ్మనూరు జయరాం వైఫల్యాలను తన దృష్టికి తీసుకొస్తున్నారన్నారు. అలాగే గుమ్మనూరు జయరాం గుంతకల్,మంత్రాలయం ఏ నియోజకవర్గంలో పోటీ చేసినా ఓటమి తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పరి జడ్‌పిటిసి దొరబాబు,హొళగుంద,చిప్పగిరి,దేవనకొండ మండలాల కన్వినర్లు షఫీవుల్లా,మారయ్య, తపాల శ్రీనివాసులు,సీనియర్ నాయకులు జనార్ధన్‌నాయుదు,కోగిలతోట శేషప్ప,సింధువళం హనుమప్ప,ఆలూరు ఎంపిపి తనయుడు కమ్మరచేడు వీరేష్,మొలగవల్లి రామాంజనేయులు,ఆలూరు,హొళగుంద, కోకన్వినర్లు అరికెర వీరేష్,కురువ రవి,యువ నాయకులుపెట్రోల్ బంకు కిషోర్,ఎస్‌కె గిరి,హొళగుంద సర్పంచ్ తనయుడు పంపాపతి,దుర్గాప్రసాద్,అర్థగేరి తిప్పారెడ్డి,జొండే సిద్దయ్య,అన్ని గ్రామాల వైకాపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెల్దుర్తి మండలానికి రూ.15కోట్ల36లక్షల రుపాయలు ఇన్‌పుట్‌సబ్సిడీ మంజూరు

**వెల్దుర్తి, మార్చి6, ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలానికి రూ.15కోట్ల36లక్షల రుపాయలు ఇన్‌పుట్‌సబ్సిడీ మంజూరు అయ్యిందని మండల వ్యవసాయాధికారి అక్బర్‌బాష తెలిపారు.మండలంలోని రామళ్లకోట గ్రామ ఆర్‌బికెలో సిఎం ప్రోగ్రాం లైవ్ టెలికాస్ట్‌ను ఆయన బుధవారం గ్రామసర్పంచ్ నిర్మల,రైతులు,ఆర్‌బికె సిబ్బందితో కలిసి వీక్షించారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బటన్‌నొక్కి రైతులకు పంటనష్టపరిహారాన్ని వారి ఖాతాలకు జమచేశారన్నారు.ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో గత ఖరీఫ్‌సీజన్‌లో రైతులు సాగు చేసి వర్షాభావ పరిస్థితుల్లో నష్టపోయిన ప్రత్తి ,వేరుశనగ,కంది,ఆముదం,మొక్కజొన్న, కొర్ర,సజ్జ, ప్రొద్దుతిరుగుడుతో పాటు ఉద్యానవన పంటలైన పచ్చిమిరప,ఉల్లి,టమోట పంటలకు నష్టపరిహారం వచ్చిందన్నారు.18096 మంది రైతులకు 30878 ఎకరాలకు పంటనష్ట పరిహారం వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిర్మల,రైతులు,ఆర్‌బికె సిబ్బంది సాంబశివుడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అల్లిసాహెబ్ స్వామి జియారత్

**- కొర్కెలు తీర్చాలంటు భక్తితో ఇసుకను సమర్పించిన భక్తులు**

**గోనెగండ్ల మార్చి 6 ప్రభాతవార్త :** మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామంలో వెలసిన అల్లిసాహెబ్ స్వామి జియారత్ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది.పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్ని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. స్వామివారి జీవసమాధిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు.



వందలాది మంది భక్తులు తమ కొర్కెలను తీర్చాలని భక్తులు స్వామికి ఇష్టమైన ఇసుకను ఎద్దుల బండ్ల,ట్రాక్టర్లతో బుధవారం కూడా సమర్పించి తమ కోర్కెలను తీర్చాలని వేడుకున్నారు.పలు రాజకీయ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు.

**శ్రీశ్రీ హజరత్ అల్లిసాహెబ్ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన**

**-ఎమ్మిగనూరు సమన్వయకర్త బుట్టా రేణుక.**

శ్రీశ్రీశ్రీ హజరత్ అల్లిసాహెబ్ స్వామి వారి ఉరుసు సందర్భంగా కర్నూలు జిల్లా అధ్యక్షుడు బివై రామయ్య, ఎమ్మిగనూరు వైసిపి సమన్వయకర్త బుట్టా రేణుక,స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

# కోసిగిలో ముమ్మరంగా సీసీ రోడ్డు పనులు..

**-పనులను పరిశీలించిన మురళీమోహన్‌రెడ్డి..**

**కోసిగి, మార్చి 6, ప్రభాతవార్త :** కోసిగి మేజరు గ్రామంలోని ప్రతి వీధిలో సీసీ రోడ్డును వేస్తుండడంతో పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.. దీంతో బుధవారం మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి జరుగుతున్న పనులను పరిశీలించారు.. గ్రామంలోని ప్రతి



వీదిలో పర్యటించి అక్కడే ఉంటున్న మహిళలను పనుల గురించి అడిగి తెలుసుకున్నారు.. ఇంకా ఏమైన పనులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి కోసిగిపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి పనులు చేయిస్తున్నాడని మురళీమోహన్‌రెడ్డి తెలిపారు.. ముఖ్యంగా ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి నిదులు రూ.5 లక్షలతో గ్రామంలోని చాకలిగేరి, మాజీ సర్పంచ్ బడేసాబ్ వీది, కట్లగేరి సందులలో సీసీ రోడ్డు పనులను చేపట్టారు..పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబందిత కాంట్రాక్టర్లకు సూచించారు.. ఈయన వెంట ఎంపీపీ లవకుశ ఈరన్న, చూడి బసిరెడ్డి, రాజేష్, యల్లయ్య, హోలగుంద కోసిగయ్య, ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు..

# రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే బిజెపి కూటమికి బుద్ధిచెప్పాలి: సిపిఐ

**- సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య పిలుపు..**

**కోసిగి, మార్చి 6, ప్రభాతవార్త :** డాక్టర్ బిఆర్.అంబేడ్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని భారత పౌరులుగా కాపాడుకోవాలంటే ఎన్నికల్లో బిజెపి కూటమిని ఓడించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య అన్నారు.. బుధవారం కోసిగిలోని సిపిఐ కార్యాలయంలో మండల కార్యదర్శి గోపాల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో గిడ్డయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ మాఫియా రాజకీయాలను నడుపుతూ దేశ సంపదను స్వార్థం కోసం కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పిన బిజెపిని రానున్న లోకసభ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు..ముఖ్యంగా ఆంధ్రరాష్ట్ర విభజన హామీలను అమలు చేయకుండా ప్రత్యేక హోదా ఇవ్వకుండా, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిదులు ఇవ్వకుండా, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయకుండా, విశాఖ రైల్వే జోన్ ఇవ్వకుండా, కేంద్రీయ విద్యా సంస్థలను ఏర్పాటు చేయకుండా రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిన బిజెపితో మిలాఖత్ అయినటువంటి టీడిపి, జనసేన,, నిరంకుశ వైఎస్సార్ పార్టీలను రాష్ట్రంలో గద్దె దింపాలని, ముఖ్యంగా ఇండియా కూటమిని బలపరచాలన్నారు..ఇక కర్నూలు జిల్లాలో ఈ ఐదు సంవత్సరాల వైకాపా పాలనలో ఏలాంటి అభివృద్ధి జరగలేదని, సాగునీటి ప్రాజెక్టులకు నిదులు కేటాయించలేదని దీంతో ప్రజలు సాగునీరు, తాగునీరు లేక కరువుతో అల్లాడుతున్నారన్నారు.. ఈ సమావేశంలో కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మ య్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్‌యాదవ్, వివిధ మండలాలల కార్యదర్శులు వీరేష్, సహాయ కార్యదర్శి ఓంకార స్వామి, తిక్కన్న, రమేష్, తదితరులు పాల్గొన్నారు..

# వైసిపిలో వెన్నుపోటు రాజకీయాలు చల్లవు

**- వైసిపి సీనియర్ నాయకులు జయకృష్ణ**

**ఆత్మకూరు మార్చి6,ప్రభాతవార్త:** వైసిపి పార్టీలో నమ్ముకున్న ప్రజాప్రతినిధికి వెన్నుపోటు రాజకీయాలు చేయడం నాయకుడికి సరైంది కాదని వైసిపి సీనియర్ నాయకులు, బిసి సంక్షేమ అభివృద్ధి నాయకుడు జయకృష్ణ పేర్కొన్నారు. బుదవారం పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 19వ వార్డు పరిధిలో ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ప్రజలు ఓట్లు వేసి తమ నాయకుడిని ఎన్నుకుంటే నాయకుడు ప్రజా సమస్యలను



గాలికి వదలివేసి ఇష్టానుసారంగా వ్యవహరిస్తే చూస్తూ ఉరుకే ప్రసక్తే లేదని మండి పడ్డారు. వైసిపిలో నమ్ముకున్న ప్రజాప్రతినిధికి వెన్నుపోటు రాజకీయాలు చేస్తే సహించేదే లేదని అన్నారు. ప్రస్తుతం వార్డు కౌన్సిలరుగా ఉంటూ అధికార పార్టీ వీడి మరో పార్టీలోకి వెల్లే ఆలోచన విరమించుకోవాలని ఘాట్‌గా విమర్శించారు. పార్టీ క్యాడర్‌ను కాపాడుకుంటూ ప్రజా సమ్యలపై పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లేవారని నాయకుడు అంటారని గుర్తు చేశారు. అసంతృప్తి రాజకీయాలు చేస్తే బెదరింపులకు ఎవరు బెదరే వారు లేరని తెలిపారు. త్వరలో జరగబోయో ఎన్నికల్లో ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డిని గెలిపించుకునే విదంగా కృషి చేస్తామని అన్నారు. త్వరలో పార్టీ మారే ఆలోచన విరమించుకోవాలని తెలియజేశారు. లేని పక్షంలో వార్డు బూత్ కన్వీనర్లు సచివాలయ కన్వీనర్లు, గృహ సారదులు, వార్డు ప్రజలకు సరైన సమాదానం చెప్పలేక పోతే మరో సారి రాజకీయంలోకి రానివ్వకుండా అడ్డుకునే విదంగా ఏకదాటిగా వార్డు ప్రజలు నడుచుకుంటామని పత్రిక ముఖంగా తెలియజేశారు. ఈ సమావేశంలో సచివాలయ కన్వీనర్ చంద్రశేఖర్, వార్డు కన్వీనర్ మాబాష, బూత్ కన్వీనర్లు జుబేదా, రబ్బని, రవికుమార్, సీనియర్ నాయకులు రమణారెడ్డి, కార్యకర్తలు దనుష్, నూర్, నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**పత్తికొండ, మార్చి 6, ప్రభాతవార్త :**

ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సిఐ మురళీ అన్నారు. బుధవారం పుచ్చకాయల మాడ గ్రామంలోని జడ్‌పి హైస్కూల్ నందు 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు కెపిఆర్ మైత్రి చారిటబుల్ ట్రస్టు ఎస్ రామమోహన్ ఆద్వర్యంలో పరీక్ష ప్యాడ్,జామెంట్రీ బాక్సులను సిఐ మురళీ చేతుల మీదుగా విద్యార్థులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివితేనే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థులకు పది పరీక్షలు ఎంతో కీలకమని ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండ ఇష్టపడి చదవాలన్నారు. పదిలో రాణిస్తేనే పై చదువులు బాగా చదవవచ్చని కావున ప్రతి విద్యార్థి బాగా చదివి తల్లిదండ్రులు,పాఠశాల,ఉపాధ్యాయులు, గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు,హెచ్ఎం రాజపుత్రుడు,సుధాకర్,చంద్రకళ తదితరులున్నారు.

# నిత్యన్నదాన వితరణ పధకంనకు దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి06, ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణ పథకంనకు తెలంగాణా రాష్ట్రం,వికరాబాధ్ వాస్తవ్యులు బి.బిచ్చప్ప దంపతులు రూ.1,00,101/-లు విరాళమును పర్యవేక్షకులు మదుసుధన్‌రెడ్డికి అందజేసారు.ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం దాతలు విరాళంను అందజేసారు.తదుపరి దాతలకు శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను దాతకు అందజేసారు.

# శ్రీశైలం అన్నదాన విభాగంకు పచ్చళ్లు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి06, ప్రభాతవార్త**

మహాశివరాత్రి పర్వదినంను పురస్కరించుకోని శ్రీశైలదేవస్థానంకు మామిడి,నిమ్మకాయ పచ్చళ్లను హైదరబాధ్ వాస్తవ్యులు కొలను రవింద్రరెడ్డి,శ్రీశైలంగౌడులు ఇరువురు దాతలు 2,100 కేజిలు గల పచ్చళ్లను వాటి విలువ రూ.2 లక్షల 15 వేల విలువ చేసే పచ్చళ్లను దేవస్థానం అన్నదాన విభాగంనకు అందజేసినట్లు దాతలు తెలిపారు.అదే విధంగా కె.రాము గుంటూరు వాస్తవ్యులు విజయ పికిల్స్ వారు 2,040 కేజిల పచ్చళ్లను అందజేసినట్లు తెలిపారు.వీటి వయొక్క విలువ 6లక్షల,32 వెల,400 విలువ గల పచ్చళ్లను అందజేసినట్లు తెలిపారు.ఈ పర్వదినంలో భక్తులకు తమ వంతు సేవాభావంతో అందించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.భగవంతుని సేవలో తమ వంతుగా ఇవ్వడంలో ఎప్పుడు ముందుగానే ఉంటామని పేర్కన్నారు.

# రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో భోగేశ్వర ఆలయంలో ఉచిత వైద్యశిబిరం

**గడివేముల, మార్చి06, ప్రభాతవార్త;** నందాయల జిల్లా రెడ్ క్రాస్ చైర్‌పర్సన్ పర్ల దస్తగిరి ఆదేశాల మేరకు గడివేముల మండల రెడ్ క్రాస్ చైర్ పర్సన్ వి.వి.కృష్ణయ్య ఆధ్వర్యంలోబుధవారంనాడు మండలంలో ప్రథమ చికిత్స చేయుచుకున్న ఆర్ఎంపీ మరియు పీఎంపీ వైద్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా 8, 9, 10వ తేదీల్లో శ్రీ దుర్గా భోగేశ్వరస్వామి దేవస్థానం ఆలయంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నామని, ఉచిత వైద్యశిబిరంలో గడివేముల మండలంలో పనిచేస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీ అందరూ పాల్గొని భక్తులకు వారి సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడివేముల మండల ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల గౌరవ అధ్యక్షులు ఇందిరా వరదాచార్యులు, సెక్రటరీ వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, అనంత్‌కుమార్, రమేష్, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు శ్రీధర్‌బాబు, ఆర్ఎంపీ, పీఎంపీ సోదరులు పాల్గొన్నారు.

# వైసీపీ పార్టీ బలోపేతానికి కృషి

**చాగలమర్రి, మార్చి6, ప్రభాతవార్త:**

మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు వైసీపీ మండల యువజన సంఘం అధ్యక్షులు,వార్డు సభ్యుడు వలిసారిగా షరీఫ్ పేర్కొన్నారు. బుధవారం పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు వైసీపీకి బలోపేతానికి గ్రామాల్లో పర్యటిస్తున్నామని ఇందులో భాగంగానే మండలంలోని



మద్దూరు, బ్రాహ్మణపల్లె, నేలంపాడు,చిన్నబోధనం,పెద్దబోధనం గ్రామాల్లో పర్యటించడం జరిగిందని తెలిపారు.గ్రామాల్లో పర్యటించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన,చేపట్టబోతున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి గురించి గ్రామాల్లోని యువతకు వివరిస్తున్నమన్నారు.ఆయా గ్రామాల్లో ఆయా సర్పంచ్‌లు,గ్రామాల నాయకుల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించి పార్టీ సంక్షేమ పథకాలను వివరిస్తున్నామని ప్రతిఒక్కరు వైసీపీ బలోపేతానికి కృషి చేయాలని కోరుతున్నమన్నారు.ఇప్పటికే 90శాతం హామీలను అమలుపరిచిన ముఖ్యమంత్రి మరిన్ని సంక్షేమ పథకాలు ఇచ్చేందుకు మేనిఫెస్టోను కూడా ప్రకటించడం జరిగిందన్నారు.వైసీపీ ప్రభుత్వంలోనే పల్లెలు,పట్టణాలు సంక్షేమ పథకాలు అంది అభివృద్ధి పథంలో పయణిస్తున్నయన్నారు.శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి,రాష్ట్ర జలవనరులశాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలో ఎంతో అభివృద్ధి జరిగిందని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించారని తెలిపారు.ఎక్కడైనా పథకాలు అందని వారు ఉన్న క్రమంలో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం ద్వారా ఆ సమస్యలన్నింటిని ఎమ్మెల్యే పరిష్కరించడం జరిగిందని తెలిపారు.మరోకమారు ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని రాష్ట్రానికి మరోమారు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అయితేనే రాష్ట్రంలో యువత,రైతులు,నిరుద్యోగులు,మధ్య తరగతి కుటుంబాలు బాగుపడతాయన్నారు.అందువల్ల వైసీపీని తిరిగి ప్రజలు ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లె వైసీపీ నాయకులు బొల్లవరం శ్రీనివాసరెడ్డి,సింగిల్‌విండో అధ్యక్షులు దస్తగిరి,నేలంపాడు సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి,చిన్నబోధనం సర్పంచ్ నరసింహారెడ్డి,బాలకృష్ణారెడ్డి,పెద్దబోధనం వైసీపీ నాయకులు నాయుడు,రమణారెడ్డి,వైసీపీ మండల ఉపాధ్యక్షులు ముల్లా ఖాదర్ బాషా,పార్టీ జనరల్ సెక్రటరీ అబ్దుల్లా,పార్టీ కోశాధికారి,ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫి,నాయకులు ఇస్మాయిల్,బావుద్దీన్, రవి,బాబు,శ్రీనివాసరెడ్డి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# 9న శ్రీ భీమేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం

**నంద్యాల టెక్కె, 06 మార్చి, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణం చెరువుకట్ట సమీపంలోని మూలమఠంలో వెలసిన శ్రీ భీమేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం మార్చి 9వ తేది శనివారం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి తొగర్చేటి రామాంజనేయశర్మ తెలిపారు. వేడుకల్లో భాగంగా 8వ తేది శుక్రవారం రాత్రి శ్రీ భీమేశ్వరస్వామికి అభిషేకాదులు, లింగోద్భవ పూజలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 9వ తేది శనివారం ఉదయం 10.30గంటలకు శ్రీ భీమేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం ఉంటుందని అనంతరం ఒంటిగంటకు భోజన సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సాయంత్రం 4గంటలకు గ్రామోత్సవం ఉంటుందని ఈ గ్రామోత్సవం మూలమఠం నుండి బయల్దేరి ఆత్మకూరు బస్టాండు, పార్కురోడ్డు, గాంధీచౌక్, కల్పనాసెంటర్ మీదుగా బస్టాండు సమీపంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం వరకు ఊరేగింపు ఉంటుందని తెలిపారు. తిరిగి పెద్దబండ, అమ్మవారిశాల, బంగారుఅంగళ్లు, గాంధీచౌక్ మీదుగా మూలమఠం చేరుకుంటుందనీ ఈఓ తెలిపారు. కావున భక్తాదులు స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పెద్దసంఖ్యంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారికి కృపకు పాత్రులు కాగలరని ఈఓ రామాంజనేయశర్మ తెలిపారు.

# కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో

**: విద్యార్థినిలకు మౌలిక వసతులు కల్పించాలి**

**కర్నూలు విద్య, మార్చి 6, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాల యాల్లో విద్యార్థినిలకు మౌలిక వసతులు కల్పించా లని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ అధ్వర్యంలో సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు అఫీసర్ విజయజ్యోతి కుమారికి వినతి పత్రం ఇచ్చారు. జిల్లా వ్యాప్తంగా నాడు నేడు కింద రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించినా సమ స్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న ట్లు ఉందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప, అబ్దుల్లా అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని చాల కేజీబివిలలో చదు వుతున్న విద్యార్థినిలకు తాగడానికి నీళ్ళుకూడ లేనిపరిస్థితి చాలచోట్ల ఉంది.దేవనకొండ మండలంలో కేజీబివి విద్యార్థినిలు గాజులదిన్నె ప్రాజెక్టు పైపులైన్ ద్వారా వచ్చిన నీటిని తాగి అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో అడ్మిట్‌కావడం జరిగిందన్నారు. హోలగుంద మండలంలో సరైన మెను కూడ పాటించడం లేదన్నారు. ఉడికి ఉడకని అన్నం పెడుతున్నారని ఆరోపించారు. నందవరం, అస్పరి మండలాల్లో కూడ ఇలాంటి పరిస్థితులే ఉన్నాయన్నారు. జిల్లాలోని అన్ని కేజీబివిలలో పర్యటించి సమస్యలు తక్షణమే పరిష్కరించాలన్నారు.

# బ్రహ్మానందరెడ్డి మృతికి బీసీ ఇందిరారెడ్డి సంతాపం

**బనగానపల్లెరూరల్, మార్చి6, ప్రభాతవార్త:**

బనగానపల్లె మండలంలోని యనకండ్ల గ్రామానికి చెందిన మద్దిలేటి బ్రహ్మానందరెడ్డి బుధవారం విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి,రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి యనకండ్ల గ్రామానికి చేరుకుని బ్రహ్మానందరెడ్డి భౌతికాయానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.బ్రహ్మానందరెడ్డి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని బీసీ ఇందిరారెడ్డి వారికి భరోసానిచ్చారు.

# నేడే మండల సర్వసభ్య సమావేశం

**చాగలమర్రి, మార్చి6, ప్రభాతవార్త:** స్థానిక మండల పరిషత్ కార్యాలయ భవనంలో గురువారం ఉదయం 10.30గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించబడుతుందని ఎంపిడివో సూర్యనారాయణరెడ్డి తెలిపారు.బుధవారం ఆయన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మాట్లాడుతూ ఎంపిపి వీరభద్రుడు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించబడుతుందని ఈ సమావేశానికి మండలంలోని ఎంపిటిసిలు,సర్పంచ్‌లు,ఆయా శాఖల అధికారులు ప్రతిఒక్కరు హాజరుకావాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో గ్రామాల అభివృద్ధి,వివిధ సమస్యల పై సమావేశంలో చర్చ ఉంటుందని అందువల్ల ప్రతిఒక్కరు హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# వెటర్నరీ ఉద్యోగం సాధించిన యువకులకు సన్మానం

**చాగలమర్రి, మార్చి6, ప్రభాతవార్త:** మండలంలోని బిసి కులానికి చెందిన శ్రీనివాసులు కుమారులు నవీన్,కుమార్,ప్రవీణ్ కుమార్‌లు సచివాలయ వెటర్నరీ ఉద్యోగం సాధించడంతో సీమాంధ్ర బిసి సంక్షేమ మండల అధ్యక్షులు మహబూబ్ బాషా,నరసింహుడు యువకులను శాలువతో సన్మానించారు.బుధవారం స్థానిక సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో వీరికి శాలువలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మహబూబ్ బాషా మాట్లాడుతూ బిసి కులానికి చెందిన యువకులు ముగ్గురు సచివాలయ వెటర్నరీ ఉద్యోగానికి సెలక్ట్ కావడం సంతోషదాయకంగా ఉందన్నారు.బిసి కులంలో ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆయన పిలుపునిచ్చారు.రాజకీయాల్లో కూడా బిసి నాయకులు రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బాల బుజ్జి,నరసింహులు,శ్రీనివాసులు,లోకేష్,చిన్నికృష్ణ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నా గెలుపుకు అందరు సహకరించండి

**- కర్నూలు వైసీపీ అభ్యర్థి ఎ.ఎం.డి.ఇంతియాజ్**

**కర్నూలుకలెక్టరేట్, మార్చి6, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం పేదలకు ఇస్తున్న సంక్షేమ పథకాల్లో భాగమైన నవరత్నాలు అమలు పరుచుటకు కర్నూలు నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి కర్నూలు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నియమించినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటానని అలాగే తన సొంత




ప్రాంతానికి సేవ చేసే భాగ్యం కల్పించారని జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా కర్నూలులో పనిచేస్తానని దివంగత నేత డాక్టర్ ఇస్మాయిల్ సేవలను నా ద్వారా కొనసాగిస్తానని తెలిపారు.అలాగే వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లను పెంచడం జరిగిందని,గ్రామ సచివాలయాలను వాలంటరీ వ్యవస్థ ద్వారా నేరుగా ఇంటి వద్దకే ప్రజల వద్దకు పాలన చేస్తున్నారని ఒక వైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ పథకాలను అమలుపరిచి సుపరిపాలన చేస్తున్నారని తెలిపారు.వైసీపీ ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు తీసుకున్న నేను అన్ని వర్గాల సహాయ సహకారాలు కోరుతున్నానని ముఖ్యంగా మీడియా వారి సహకారం కూడా కావాలని మీడియా వారికి సమస్యలు ఏమైనా ఉన్నా మా దృష్టికి తీసుకువచ్చిన పరిష్కరిస్తామని ఐఏఎస్ అధికారిగా మాకున్న పరిచయాలతో కర్నూలు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని పూర్తిస్థాయిలో ప్రజాసేవకు అంకితం కావాలని రాజకీయాల్లోకి వచ్చానని నా వద్ద ఎలాంటి కులవివక్షత ఉండదని పేదరిక నిర్మూలన,నిరక్ష్యరాస్యతను రూపుమాపాలని వాటి కోసం కృషి చేస్తానని తెలిపారు.

# పీసీసీ అధికార ప్రతినిధిగా చిన్న రామాంజనేయులు

**కర్నూలుకలెక్టరేట్, మార్చి6, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధిగా బి.చిన్న రామాంజనేయులును ఆంధ్రప్రదేశ్ కా ంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల ఆదేశాల మేరకు రాష్ట్ర కా ంగ్రెస్ సోషల్ మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి చిన్నరామాంజనేయులును పీసీసీ అధికార ప్రతినిధిగా నియమించారు.ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ,అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల,రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డిలకు మరియు ఈ పదవి రావడానికి కృషి చేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కె.బాబురావులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయడమే నా కర్తవ్యమని వచ్చే ఎన్నికల్లో దేశంలో రాహుల్ గాంధీని ప్రధాని చేయడం,రా ష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.

# బీహార్ వాసికి అంత్యక్రియలు చేసిన ఆ నలుగురు

**బేతంచెర్ల, మార్చి6, ప్రభాతవార్త:**

పట్టణ సమీపంలోని ఓ పాలిష్ ఫ్యాక్టరీలో పనిచేస్తూ ఆకస్మికంగా మృతి చెందిన పరోవ్ సొరేన్(26) అనే యువకుడి మృతదేహానికి ఆ నలుగురు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు.వివరాల మేరకు బీహార్ రాష్ట్రానికి చెందిన పరోవ్ సొరేన్ నాపరాయి పరిశ్రమలో పనిచేసుకుంటూ జీవనం చేసేవాడు.అయితే ఆకస్మికంగా ఛాతి నొప్పి అని అస్వస్థతకు గురికాగా చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు.మృతుడికి బంధువులుకాని, రక్తసంబంధీకులుకాని లేకపోవడంతో ఆ నలుగురు వ్యవస్థాపక అధ్యక్షులు వన్నూరు బాషా ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాలిక్,మాబాషా,మరికొంత,మంది ఆ నలుగురు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పీఎం విశ్వకర్మ పథకంపై అవగాహన సదస్సు

**నంద్యాల, 06 మార్చి, ప్రభాతవార్త:**

ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై బుధవారం నంద్యాల పట్టణంలోని వివేకానంద ఆడిటోరియంలో అవగాహన సదస్సు నిర్వహించారు. భారత ప్రభుత్వ సంస్థ, డీఆర్‌డీఏ, డీపీఓ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఎంఎస్ఎంఈ సహాయ సంచాలకులు డీవీఎస్ మూర్తి మాట్లాడుతూ పీఎం విశ్వకర్మ యువజన కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్క కుటుంబానికి లబ్ధి చేకూరాలన్న సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా పరిశ్రమల శాఖ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ పరిశ్రమల శాఖ నుండి సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని పరిశ్రమకు కావాల్సిన విషయ పరిజ్ఞానాన్ని అందిస్తామని తెలిపారు. కమిటి సభ్యులు రాజమహేంద్రనాథ్ మాట్లాడుతూ ఎంచుకున్న రంగంపై పూర్తి సమాచారంతోపాటు పాటు బ్యాంకర్లతో సమన్వయం, రాయితీలు తదితర అంశాలపై అవగాహన ఎంతో అవసరమని తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ అధికారిణి హరిత మాట్లాడుతూ కుటుంబ ఆధారిత వ్యాపారాలలో నిమగ్నమైన చేతులు మరియు పనిముట్లతో చేసే చేతి వృత్తిదారుల కొరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్, ఎల్‌డీఎం రవీందర్, రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డా.జి.రామకృష్ణారెడ్డిలు సదస్సులో మాట్లాడారు. ఈ సదస్సులో ఏడీ డీవీఎస్ఆర్.మూర్తి, పి.నాగకుమార్, సీఎస్‌సి సెంటర్ ప్రతినిధులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# 26, 27 వార్డుల్లో బాబు షూరిటి - భవిష్యత్తు గ్యారెంటీ

**నంద్యాల, 06 మార్చి, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణం దేవనగర్ పరిధిలోని 26, 27 వార్డుల్లో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ.ఫిరోజ్ బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. 26వ వార్డు మాజీ కౌన్సిలరు పల్లె చిన్న వెంకటసుబ్బయ్య, 27వ వార్డు కౌన్సిలరు జైనాబీల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ పథకాల గురించి ఫిరోజ్ వివరించి కరపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో పొందుపర్చిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగిందని అలాగే బీసీ జయహో సభలో విడుదల చేసిన బీసీ డిక్లరేషన్ గురించి కూడా వివరించడం జరిగిందన్నారు. తెదేపా అధికారంలోకి రాగానే మేనిఫెస్టోలో పొందుపర్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడం జరుగుతుందని అందుకోసం రాబోయే ఎన్నికల్లో చంద్రబాబును సీఎంను చేయాలని నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి ఎన్ఎండీ.ఫరూక్‌ను గెలిపించాలని ప్రజలను కోరినట్లు ఫిరోజ్ తెలిపారు

# 7న ప్రజాసంఘాల ఆద్వర్యంలో జరిగే పాదయాత్రను విజయవంతం చేయండి

**ఆలూరు,మార్చి 6,ప్రభాతవార్త :** ఈ నెల 7వ తేదీన ఆలూరు నియోజకవర్గంలోని గూళ్యం గ్రామం నుంచి ఆలూరు వరకు వేదావతి నది ప్రాజెక్టు సాధన సమితి మరియు ప్రజాసంఘాల ఆద్వర్యంలో జరగబోయే పాదయాత్రను విజయవంతం చేయాలని రాయలసీమ కోఆర్డినేషన్ కమిటీ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి ఎల్లార్తి అర్జున్,సురేంద్రలు పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా బుధవారం వారు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం సస్యశ్యామలం కావాలంటే వేదావతి,నగరడోన ప్రాజెక్టులు పూర్తి చేసి హంద్రీనీవా కాలువకు తూము ఏర్పాటు చేసి ఆలూరు బ్రాంచ్(ఏబిసి) సాగునీటిని అందించాలన్నారు. వేదావతి ప్రాజెక్టును 3టిఎంసిలకు కుదించడం వల్ల ప్రభుత్వం ఆలూరు నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరందిస్తామని ఇక్కడి ప్రజలు,రైతులను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాకాకుండ 8టిఎంసిల నీటిని ఎత్తిపోసి లక్ష ఎకరాలకు సాగు,తాగునీరు అందించాలన్నారు. అలాగే వేదావతి నీటిని హాలహర్వి,ఆలూరు,హొళగుంద, చిప్పగిరి మండలాలకు కాకుండ ఆస్పరి మండలం వరకు కొనసాగించాలన్నారు. నిధులు లేని కారణంగా నిలిచిపోయిన నగరడోన రిజర్వాయర్ పనులను వెంటనే పూర్తిచేయాలని కోరారు. గత టిడిపి హయాంలో హంద్రీనీవాకు శాశ్వత తూము ఏర్పాటు కోసం రూ.72లక్షల నిధులను అప్పటి ప్రభుత్వం మంజూరు చేసిందని వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రివర్స్ టెండరింగ్ పేరుతో దానిని రద్దు చేసిందని మండిపడ్డారు. 2024లో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా వెంటనే నిధులను మంజూరు చేసి తూము నిర్మాణం పూర్తి చేయాలన్నారు. రండి కదలిరండి జరగబోయే ఈ పాదయాత్రలో అందరు భాగస్వాములు కావాలని మన ఆలూరు నియోజకవర్గ భవిష్యత్తు మన చేతులతోనే అభివృద్ది చేసుకోవాలని రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని ప్రజాసంఘాలు కలిసివచ్చి మద్దతు పాదయాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఇంటి ముందటికే వైద్యం..!




**తుగ్గలి,మార్చి 6,ప్రభాతవార్త :** దేశంలో ఇప్పటివరకు ఏ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఇంటి ముంగిటకే వైద్యాన్ని అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని జడ్‌పిటిసి పులికొండ నాయక్, మండల కన్వీనర్ జిట్టా నాగేష్‌లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని జి ఎర్రగుడి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జి ఎర్రగుడి గ్రామ పంచాయతీలోని రాంపురం,లక్ష్మీతాండ,జంప్లతాండతో పాటు మరిన్ని గ్రామాలలోని రోగులకు వైద్యాధికారులు మహమ్మద్,మిరాజ్ భాష,వెంకటరాముడులు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. మరింత మెరుగైన వైద్యం అవసరమైన రోగులకు కర్నూలు ప్రభుత్వ,ప్రైవేటు ఆసుపత్రులకు రెఫర్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సంపూర్ణ ఆర్యోగం కల్పించాలనే లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అమలు చేసిన ఆరోగ్య శ్రీ పథకం వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులకు తెరలేపిందన్నారు. కుల,మతాలకు,పార్టీలకు అతీతంగా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నిరుపేదల కుటుంబాలకు పైసా ఖర్చు లేకుండ వైద్యం అందించడం జరుగుతుందన్నారు. అలాగే ఆరోగ్యశ్రీ పథకం రూ.5లక్షలకుగాను సిఎం జగనన్న ప్రతి పేదవాడు ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో ఆరోగ్యశ్రీని రూ.25లక్షలకు పెంచి వైద్యం అందించడం జరుగుతుందన్నారు. దీంతో రానున్న ఎన్నికల్లో మరోసారి జగనన్నకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ,వైసిపి నాయకులు బిసి సెల్ జిల్లా కార్యదర్శి గంగాధర్,మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్ రామాంజనేయులు, గోవిందరాజులు,దేవేందర్‌రెడ్డి, నారాయ ణ,వెంకటేష్ నాయక్,రమేష్ నాయక్,పగడిరాయి వైద్య బృందం,సచివాలయ ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# నేడే మున్సిపల్ మార్కెట్ వేలాలు

**నందికొట్కూరు,మార్చి 6,ప్రభాతవార్త:** ఈ నెల 7వ తేదీన 2024-25 ఆర్థిక సంవత్సరంనకు గాను మున్సిపల్ పరిధిలోని వారపు సంత, దిన కూరగాయల మార్కెట్, బస్టాండ్ ఫీజులు,జంతు వధశాల మరియు మాంసపు మార్కెట్ సంభంధించిన వాటికి వేలం వేయడం జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ టి.సుధాకర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు స్తానిక జైకిసాన్ పార్కు నందు బహిరంగ వేలం పాట నిర్వహించ బడుతుందని ఆసక్తి కలవారు వాల్యూయేషన్ సర్టిట్‌తో పాటు దరావత్తును కమీషనర్ నందికొట్కూరు మున్సిపాలిటి పేరుపై డి.డి.రూపంలో చెల్లించి బహిరంగ వేలం నందు పాల్గొన వచ్చునని ఆయన తెలిపారు.

# తిక్కారెడ్డి గెలవాలని మోకాళ్లపై మెట్లు ఎక్కిన ఐటిడిపి యువత



**పెద్దకడుబూరు,మార్చి 6,ప్రభాతవార్త :** వచ్చే ఎన్నికల్లో మంత్రాలయం నియోజకవర్గం నుండి టిడిపి ఇంచార్జ తిక్కారెడ్డి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలవాలని మంత్రాలయం ఐటిడిపి యువత కురువ కృష్ణ,చిదానంద,నాగేష్‌లు బుధవారం తిరుపతి వెంకన్న సన్నిధిలో మోకాళ్లపై మెట్లు ఎక్కి మొక్కును తీర్చుకున్నట్లు వారు విలేకర్లకు తెలిపారు. అలాగే 3550 మెట్లకు కర్పూరం వేసి ప్రతిమెట్టుకు పూజలు చేయడం జరిగిందన్నారు. గత పదేళ్లుగా నియోజకవర్గంలో పేదప్రజలకు అండగా ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తున్న తిక్కారెడ్డి తిరుపతి వెంకన్న ఆశీస్సులతో నియోజకవర్గంలో ప్రతిఒక్కరు ఆయన గెలుపుకు కృషి చేయాలన్నారు. తిక్కారెడ్డి మంచితనమే వచ్చే ఎన్నికల్లో ఆయనను అసెంబ్లీకి పంపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి యువ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెర్నేకల్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష



**దేవనకొండ,మార్చి 6,ప్రభాతవార్త :** మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్య క్రమం గ్రామ సర్పంచ్ అరుణ్‌కుమార్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా గ్రామ సర్పంచ్ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇంటివద్దకే వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా నిరుపేదలకు ఉచిత వైద్యాన్ని అందిస్తున్నారన్నారు. జగనన్న రెండో దఫా ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 250మందికి బిపి,షుగర్,డయాబెటిక్, కంటి పరీక్షలు,రక్త పరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు అతావుల్లా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అరుణ్‌కుమార్,ఎంపిటిసి నామాల శ్రీనివాసులు,పంచాయతీ కార్యదర్శులు రాముడు,సునీత,హెల్త్ సూపర్‌వైజర్ రంగస్వామి,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ది సాధ్యం..!

**:- ఆలూరు తెదేపా మాజీ ఇంచార్జ వీరభద్రగౌడ్**



**ఆలూరు,మార్చి 6,ప్రభాతవార్త :** తెదేపా అధినేత,మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ది సాధ్యమని ఆలూరు తెదేపా మాజీ ఇంచార్జ వీరభద్రగౌడ్ అన్నారు. బుధవారం విజయ వాడలోని తెలుగుదేశం పార్టీ క్యాంపు ఆఫీస్ నందు అధినేత చంద్రబాబునాయుడును ఆలూరు మాజీ ఇంచార్జ్ వీరభద్రగౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి బొకేను అందచేశారు. ఈ సందర్బంగా వీరభద్రగౌడ్ మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితుల గురించి చంద్ర బా బుకు వివరించారు.ఆయనతో పాటు వీరభద్రగౌడ్ తనయుడుయువ నాయకులు గిరిమల్లేష్‌గౌడ్ ఉన్నారు.

# శ్రీశైలం,భోగేశ్వరం క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు



**నందికొట్కూరు,మార్చి 6,ప్రభాతవార్త:** మహాశివరాత్రి పండుగ సంధర్భంగా నందికొట్కూరు డిపో నుండి ఈ నెల 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు శ్రీశైలంనకు 30 ప్రత్యేక బస్సులు అలాగే భోగేశ్వరంకు 2 ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేసినట్లుగా ఆర్టీసి డిపో మేనేజర్ జె.నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం విలేకర్లతో మాట్లాడుతు డిపో పరిధిలో గల గ్రామాల ప్రజలు పుణ్యక్షేత్రాలకు వెళ్ళే భక్తులు ఈ అవకాశాన్ని నిర్ణయించిన చార్జీలతో వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.

# వగరూరు గ్రామానికి పశువైద్య సహాయకురాలు నియామకం



**మంత్రాలయం,మార్చి 6,ప్రభాతవార్త:** మండల పరిధిలోని వగరూరు గ్రామానికి నూతన పశువైద్య సహాయకరాలిని(అనిమల్ హజ్బెండరీ అసిస్టెంట్) ప్రభుత్వం నియమించినట్లు మాలపల్లి పశువైద్యాధికారిణి డా.సురేఖ అన్నారు.బుధవారం ఆమె మాట్లాడుతూ వగరూరు గ్రామానికి పశువైద్యాధికారులు రావడంలేదని గ్రామానికి చెందిన కొంతమంది రైతులు ఆరోపించడం నిజం కాదన్నారు.మాలపల్లి గ్రామానికి వగరూరు గ్రామం సుమారు 10 కి.మీ దూరం ఉండడం వలన కొన్ని సమయాల్లో రైతులు అనుకున్న సమయానికి రాలేకపోయి ఉండవచ్చన్నారు.అయితే నేను ఆరునెలల పాటు మెటర్నరీ సెలవులో ఉన్నట్లు తెలిపారు.తిరిగి విధుల్లో చేరి కొద్దిరోజులు అయ్యిందన్నారు.గతంలోనే వగరూరు గ్రామానికి పశువైద్యాధికారిణి నియమించాలని ప్రభుత్వానికి పలుమార్లు తెలియజేసిట్లు పేర్కొన్నారు.ఇందులో భాగంగానే ప్రభుత్వం వగరూరు గ్రామానికి నూతనంగా హామీదా అనే పశువైద్య సహాయకురాలిని నియమించిందన్నారు.ఇప్పటినుండి ఈమె గ్రామ రైతులకు అందుబాటులో ఉ ంటుందన్నారు.మొదట నాలుగు నెలలపాటు ట్రైనింగ్ ఉంటుందన్నారు.అనంతరం పశువైద్య సహాయకురాలు రైతులకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటుందన్నారు.ప్రభుత్వం అందిస్తున్న ఈ సేవలను రైతులు వినియోగించుకోవాలన్నారు.

# కులం పేరుతో దుర్బాషలాడిన వారిపై ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**:- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోకన్వీనర్ రాంకొండ వెంకటేశ్వర్లు మాదిగ**




**తుగ్గలి,మార్చి 6,ప్రభాతవార్త :** కులం పేరుతో దుర్బాషలాడిన వారిపై ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోకన్వీనర్ రాంకొండ వెంకటేశ్వర్లు మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని మారెళ్ల గ్రామానికి చెందిన జి కోటమ్మ కుమారుడు నాగశేషుడు,ఈడిగ శివగౌడ్‌కు రెండేళ్ల క్రితం రూ.7లక్షలు అప్పు ఇవ్వడం జరిగింది. అయితే ఆ అప్పును అడగడానికి వెళ్లిన వారిపై ఈడిగ శివగౌడ్,ఈడిగ నరేష్,ఈడిగ సుధాకర్,ఈడిగ మల్లికార్జున,ఈడిగ నాగరాజు,ఈడిగ జానకి,ఈడిగ ఆదిలక్ష్మి వారి కుటుంబ సభ్యులు మాదిగ కోటమ్మను నాగశేషులను కులం పేరుతో దూషిస్తూ డబ్బులు ఇచ్చేది లేదు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ చంపుతామని బెదిరించడంతో ఈ విషయమై పత్తికొండ డిఎస్పీ,రూరల్ సిఐలను భాదితులతో కలిసి కులం పేరుతో దూషించి చంపుతామని బెదిరించిన వారిపై ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పులికొండ,జిల్లా నాయకులు చిన్న అంజి,,నరసింహులు,ముత్యాల ఈశ్వరయ్య,రంగస్వామి,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సుధాకర్,రంగన్న తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి పాలనలో రైతులు సుభిక్షం..!



**పెద్దకడుబూరు,మార్చి 6,ప్రభాతవార్త :** వైసిపి పాలనలో రాష్ట్రంలో రైతులు సుభిక్షంగా ఉన్నారని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో రైతులకు ప్రతి ఏటా పంటల భీమా,నష్ట పరిహారం క్రమం తప్పకుండ రైతుల ఖాతాల్లో జమచేయడం జరుగుతుందని 2023ఖరీఫ్‌లో నష్టపోయిన రైతులకు మండలానికి రూ.16.34కోట్ల నష్ట పరిహారం మంజూరైందని వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పురుషోత్తమ్‌రెడ్డి బుధవారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఏ ముఖ్యమంత్రి చేయలేని సంక్షేమ పథకాలు రైతుల కోసం సిఎం జగన్ ప్రవేశపెట్టారని రైతులకు ఏ ఇబ్బంది వచ్చినా తక్షణమే స్పందించి ఆదుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా నష్టపోయిన రైతులకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి నిధులను వారి ఖాతాల్లో జమచేశారన్నారు. గత ఐదేళ్లుగా రైతులకు అండగా ఉంటున్న సిఎం జగన్‌ను మరోసారి వచ్చే ఎన్నికల్లో ఆదరించాలని ఆయన కోరారు. అలాగే వ్యవసాయాధికారి వరప్రసాద్ మాట్లాడుతూ నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం మంజూరు చేసిందని వారంరోజుల్లో అందరి ఖాతాల్లో నిధులు జమవుతాయని తెలిపారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభత్వం విఫలం - సిపిఐ




**పగిడ్యాల, మార్చి 6,ప్రభాతవార్త :** భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్రప్రభుత్వం విఫలం చెందిందనీ సిపిఐ మండల కార్యదర్శి అబ్దుల్ మజీద్ అన్నారు. మండల కేంద్రమైన పగిడ్యాలలో బుధవారం ఎఐటియుసి అనుబందసంస్థ అయిన భవననిర్మాణ కార్మికసంఘం సమావేశం జరిగింది.ముఖ్యఅతిథిగా హజరైన సిపిఐ మండల కార్యదర్శి అబ్దుల్ మజీద్ మాట్లాడుతూ రెక్కాడితేగానీ డొక్కనిండనీ భవననిర్మాణ కార్మికులసంక్షేమం కోసం చట్టం పోరాడి సాధించుకున్నప్పటికీ అన్‌లైన్ పొరపాటువల్ల సాధించుకున్నప్పటికీ ఫలితంలేకపోయిందన్నారు. వైఎస్ఆర్‌అధికారంలోకి వచ్చినప్పటికీకార్మికుల సంబందించిన జివో ఇంతవరకు అమలు కాలేదన్నారు. కార్మికులు ప్రమాదవశాస్తు మరణిస్తేభీమా సౌకర్యం కూడా కల్పించడంలో ప్రభుత్వం ఘోరంగా వైపల్యం చెందిందనీ సిపిఐ మండల కార్యదర్శి మజీద్ అరోపించారు.ఈ కార్యక్రమంలో రహిమాన్, చాంద్‌బాష, అచ్చన్న,మూర్తుజావలి, మస్తాన్, భవన కార్మికులు పాల్గొన్నారు.

# నారా భువనేశ్వరి పర్యటనను విజయవంతం చేయండి



**దేవనకొండ,మార్చి 6,ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరి మండలం హలిగేర గ్రామంలో ఆలూరు టిడిపి ఇంచార్జ్ కోట్ల సు జాతమ్మ ఆద్వర్యంలో గురువారం జరిగే నిజం గెలవాలి కార్యక్రమానికి విచ్చేయనున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పర్యటనను విజయవంతం చేయాలని టిడిపి మండల కన్వినర్ విజయభాస్కర్‌గౌడ్ అన్నారు. దేవనకొండ మండలంలోని పార్టీ సీనియర్ నాయకులు,యువత,టిడిపి అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు,కోట్ల అభిమానులు,నందమూరి అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# యాంటీ కరప్షన్ జిల్లా చైర్మెన్‌గా వై.శ్రీనివాసులు



**మంత్రాలయం,మార్చి 6,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బూదూరు గ్రామంలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ఎరుకల శ్రీనివాసులు మానవ హక్కులు,యాంటీ కరప ్షన్ జిల్లా చైర్మెన్‌గా ఎన్నికైనట్లు ఉపాధ్యాయుడు శ్రీనివాసులు బుధవారం విలేకరులకు తెలిపా రు.ఎక్కడైనా మానవ హక్కుల ఉల్లంఘన జరిగినా,నేరం, అవినీతికి వ్యతిరేకంగా పోలీసులు,సిఐడి,సిబిఐ.విజిలెన్ ్స తదితర ప్రభుత్వ శాఖలలో ప్రజలకు అన్యాయం జరగకుండా కాపాడడమే దీని ముఖ్య ఉద్దేశమన్నారు.ఈ పదవిని ఇచ్చిన జాతీయ అధ్యక్షులు మల్లికార్జునరెడ్డికి,రాష్ట్ర మీడియా వింగ్ చైర్మెన్ రమేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తామన్నారు.

# విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలి




**నందికొట్కూరు,మార్చి 6,ప్రభాతవార్త:** పదవ తరగతి విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ప్రధానోపాధ్యాయులు సలీంబాష తెలిపారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోట నందు పరీక్షలు సంధర్భంగా ప్రతి ఏటా నిర్వహించే సరస్వతిదేవి పూజను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతు క్రమశిక్షణ కలిగి ఉంటేనే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని, చిన్న వయస్సులో చెడువ్యసనాలకు లోను కాకూడదని ఆయన సూచించారు. విద్యాకమిటీ చైర్మన్ మద్దిలేటి ఆచారి మాట్లాడుతు ప్రస్తుతం సమాజంలో విద్యార్థులు సెల్ ఫోన్లు పక్కన పెట్టి చదువుపై దృష్టిసారించాలని తెలిపారు. ఉపాధ్యాయులు సబ్జెక్ట్ వారిగా విద్యార్థులకు సలహాలు సూచనలు చేశారు. అనంతరం ఫిజికల్ డైరెక్టర్ పెరుమాళ్ళ శ్రీనాథ్ ఆధ్వర్యంలో వీడ్కలు కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు హాల్ టిక్కెట్లు, పరీక్షల ప్యాడ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సాలమ్మ, అరుణ, విజయభారతి, లలితమ్మ, సరోజినీదేవి,వేంకటేశ్వర్లు, మల్లికార్జునరెడ్డి, నాగశేషులు తదితరులు పాల్గొన్నారు.

# " పరిక్షా కాలం .. - ప్రణాళికే అయుధం .."

**:- మార్చి-18నుండి ప్రారంభం కానున్న పది పరిక్షలు**





**కొలిమిగుండ్ల, మార్చి 6, ప్రభాతవార్త :** విద్యార్థులు తమను తాము పరిక్షించుకొనే పరిక్షా కాలం వచ్చేసింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ స్థాయిల్లో వరుస పరిక్షలు ప్రారంభమయ్యాయి. దీంతో జిల్లాలో ఇంటర్, పది విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో పరిక్షల హడావుడి వాతావరణం నెలకొంది. మార్చి-1 నుండి ఇంటర్ మొదటి సంవత్సరం పరిక్షలు, 2నుండి ఇంటర్ ద్వీతీయ సంవత్సరం పరిక్షలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్నాయి. మార్చి-14తో జిల్లాలో ఇంటర్ పరిక్షలు పూర్తి కానుండగా, మార్చి-18నుండి పది పరిక్షలు ప్రారంభం కానున్నాయి. అనంతరం డిగ్రీ, ఇంజనీరింగ్ ఇలా వరుస పరిక్షలతో అన్ని స్థాయిల్లో విద్యార్థులకు పరిక్షలు మొదలు కానున్నాయి. ఉమ్మడి కర్నూల్ జిల్లాలో ఇంటర్ పరిక్షలకు సంభధించి 121పరిక్షా కేంద్రాల ద్వారా పరిక్షలు కొనసాగుతుండగా 75,814మంది విద్యార్థులు ఇఇంటర్ పరిక్షలు రాస్తున్నారు. ఇక పది, ఇంజనీరింగ్ తదితర పరిక్షలకు లక్షాలాది మంది విద్యార్థులు సిద్దమవుతున్నారు. ఈ సమయంలోనే విద్యార్థులకు ఒక చక్కటి ప్రణాళిక అవసరమంటున్నారు విద్యా నిపుణులు. మరోవైపు ఇదే సమయంలో విద్యార్థులు వత్తిడికి లోనయ్యే అవకాశం ఉన్నందున అరోగ్యంపైనా అత్యంత శ్రద్ద అవసరమంటున్నారు వైద్య నిపుణులు. ఈ సమయంలో ప్రణాళికతో ముందుకు వెళితే విజయం తప్పక వరిస్తుందని సీనియర్ విద్యార్థులు సూచిస్తున్నారు.

**ప్రణాళికతోనే విజయం:-** విద్యార్థులు చదివే విధానంలో ఓప్రణాళిక అవసరం. పరిక్షలు సమీపిస్తున్న సమయంలో సమయాన్ని వృధా చేయకూడదు. ఇప్పటికే పూర్తయిన సిలబస్‌ను అర్థంకాని, పట్టులేని పాఠ్యాంశాలపై దృష్టి సారించాలి. తెలియని విషయాలను మాస్టార్లను సంప్రదించి నివృత్తి చేసుకోవాలి. మొత్తం పాఠ్యాంశాలను మరోసారి తిరగేయాలి. పరిక్షల సమయంలో బట్టీ విధానంలో కాకుండా సొంతంగా అలోచించి ప్రశ్నలకుసరియైన జవాబులు రాయడానికి ప్రయత్నించాలి. పరిక్షల సమయంలో ఏలాంటి ఒత్తిడికి లోను కాకుడదు. ఇలా ఓ ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లగలిగితే సునాయాసంగా పరిక్షలను ఎదుర్కొవచ్చున్నది నిపుణుల అభిప్రాయం.

**కీలకమైన పది పరిక్షలు:-** విద్యార్థి జీవితంలో కీలకమైన 'పది' పరిక్షలు ఇంటర్ పరిక్షల అనంతరం మార్చి నెలలోనే ప్రారంభం కానున్నాయి. విద్యార్థి వివిధస్థాయిల్లో రాసిన పరిక్షలను బట్టి అవిద్యార్థి యొక్క సామార్థ్యాన్ని అంచనావేసి విద్యార్థులను శ్రేణులుగా విభజించి ప్రత్యేక తరగతుల ద్వారా బోధనను కొనసాగిస్తున్నామని విద్యాశాఖ అధికారులు పెర్కొంటున్నారు. సునితమైన పరిక్షల సమయంలో విద్యార్థులు వత్తిడికి గురికాకుండా వుంటే విజయం సాధ్యమేనని మాస్టార్లు చెబుతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 250కి పైగా పరిక్షా కేంద్రాల ద్వారా పరిక్షలను నిర్వహించనున్నారు. సుమారు 80వేల వరకు విద్యార్థులు పదవ తరగతి పరిక్షలకు హాజరు కానున్నారు.

**ఏప్రిల్ నెలలోనే డిగ్రీ, పీజి పరిక్షలు:-** ఇంటర్, పది పరిక్షల అనంతరం ఏప్రిల్‌లో డిగ్రీ, పీజి పరిక్షలు పారంభం కానున్నట్లు విద్యాశాఖ అధికారులు పెర్కొంటున్నారు. ఈ పరిక్షలు విద్యార్థుల ఉద్యోగాల భవిష్యత్తును సూచించే పరిక్షలుగా పెర్కొనవచ్చు. డిగ్రీ పరిక్షల్లో విద్యార్థులు బట్టీ పద్దతిలో కాకుండా అంశంపై అవగాహన కలిగి సమాధానం రాయాలి. స్టూడెంట్ యొక్క నైపుణ్యాన్ని డీగ్రీ పరిక్షలు తిలియజేస్తాయని చెప్పవచ్చు.

**వై.వి.ఎస్ నారాయణరెడ్డి(రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు):-** పరిక్షల సమయంలో విద్యార్థులు సమాయాన్ని వృధా చేయకూడదు. నిరంతరం గురువుల సూచనలతో ముందుకు సాగితే విజయం సొంతమవుతుంది. ముఖ్యంగా విద్యార్థి ప్రశాంత వాతావరణంలో చదివిన పాఠ్యాంశాలను నెమరు వేసుకోవాలి.

**ఎం.సుంకన్న (యు.టి.ఎఫ్ అధ్యక్షులు):-** విద్యార్థులు ఒత్తిడిని జయించాలి. అప్పుడే పరిక్షల్లో సులభంగా పాల్గొనగలరు. అదే సమయంలో అరోగ్యంపైనా శ్రద్ద తీసుకోవాలి. ప్రణాళికతో ముందుకు వెళితే ఎంతటి పరిక్షలైనా ఈజీగానే కనిపిస్తాయి.

# శిశు సంక్షేమ చెంతలో గుర్తుతెలియని బాలుడు



**కర్నూలు విద య, మార్చి 6, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా వికర్‌సెక్షన్ కాలనీ కల్లూరు మండలంకు చెందిన యు నాగరాజు, ఎం శివకుమార్ అను ఆటో డ్రైవర్లు పెద్దపాడు వెళ్తుండగా ఒక మగబిడ్డ అనుమా నస్పందంగా రెడియోస్టేషన్ రెడ్డిపోలురోడ్డు కర్నూలు దగ్గర కనిపించడం జరిగింది.03-03-2024న వన్‌టౌన్ పిఎస్‌కు సమాచారం తెలియ జేస్తు 94వ సచివాయం, డబ్ల్యుఎంఎస్‌కే, బిబిఏ (ఎన్‌వైఏ)మరియు చైల్డ్ వెల్ఫేర్ స్టాప్ కమిటీ ముందుకు తీసుకువచ్చారు. బాలునికి సంబంధించిన తల్లిదండ్రులు, బంధువులు ఏవరైనా ఉంటే వెంటనే వారి వద్ద ఉన్న అధారాలతో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ లేదా స్త్రీ శిశు సంక్షేమ అధికారులతో కలిసి వారికి సంబంధించిన బాలున్ని తీసుకోవల్సిందిగా కోరారు. ఒక వేల ఈ బాలుని కొరకు ఏవరు రాని యెడల 30 రోజుల తరువాత చైల్ వెల్ఫేర్ కమిటీ తీర్మాణం ద్వారా అనాధగా నిర్ణయం తీసుకొని చట్టప్రకారం దత్తత కొరకు అన్‌లైన్ నందు కోరియున్న దంపతులకు సీనియార్టి ప్రకారం దత్తత ఇవ్వబడును.

# మహిళలు అన్నిరంగాల్లో ముందజలో ఉన్నారు



**నంద్యాల విద్య, మార్చి 6, ప్రభాతవార్త:** నేటి సమాజంలో మహిళల శక్తివంతమైన మహిళలుగా ఉన్నారని అన్నిరంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారని రామకృష ్ణ విద్యాసంస్థల చైర్మన్ డా.రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం రామకృష్ణ విద్యాసంస్థలో ్ల అంతర్జాతీయ మహిళా దినోత ్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రముఖ డాక్టరు అరిఫాబాను చీఫ్ గెస్ట్‌గా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పురు షులు మహిళల గొ ప్పతనాన్ని తెలుసు కోవాలని వారిని అన్నిరంగాల్లో ప్రో త్సహించాలని పిలు పునిచ్చారు. నేటి సమాజంలో మహి ళలు ఉన్నత ఉద్యో గాలు కూడ పొందా రన్నారు. సమజాన్ని శాశించే స్థాయిలో మహిళలు ఉండాలని పేర్కొన్నారు. ఈసం దర్భంగా విద్యార్థి నిలకు పోటీలు నిర్వ హించారు. గెలుపొ ందిన విద్యార్థినిలకు బహుమతులను అందజేశారు.

**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda,
Secunderabad-500017.(TG) PH: 040 -27731152
Mail ID- rm.secunderabad@indiaseeds.com

**NOTICE INVITING E-TENDER**

National Seeds Corporation Limited, Regional office, Secunderabad invite tenders through e- tendering for purchase of Dhaincha, Sunhemp, Black Gram PU 31/VBN 8/ T 9, Green Gram IPM 2-14 and Paddy BPT 5204 & RNR 15048 Certified or Truthfully Labelled (TL) seeds from reputed seed producers / suppliers. Tender Document can be downloaded **from website https://indiaseeds.enivida.com from 07.03.2024, 13.00 hrs.** The Tender fee is Rs.1180 and for further details visits our website www.indiaseeds.com. Tenders without Tender Fee and EMD will be rejected. Last Date for submission of online tender is 01.04.2024 till 14.00 hrs. and the date of opening technical bid is 01.04.2024 at 14.30 hrs. If opening date happens to be holiday, the tender will be opened on next working day. If any changes will be placed only on NSC web-site.

**No. 1(23)/Mktg/NSC-HYD/2023-24/** **(A BRITTO)**
**Date: 06.03.2024** **REGIONAL MANAGER**

